

ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన కందివనం గ్రామస్తులు

## టికెట్లను అమ్ముకునోళ్లు... రాష్ట్రాన్ని అమ్మలేరా?

షాద్‌నగర్, నవంబర్ 1 : పార్టీ టికెట్లు అమ్ముకున్న వ్యక్తికి నాయకత్వాన్ని ఇస్తే రాష్ట్రాన్ని కూడా అమ్ముకుంటారని ఫరూఖ్‌నగర్ మండలం కందివనం గ్రామస్తులు అన్నారు. రాజకీయాలను కలుషితం చేసేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యవహరిస్తున్నారని, డబ్బే ప్రధాన లక్ష్యంగా రాజకీయాలు చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్‌ఎస్‌లో చేరుతున్నామని వివరించారు. బుధవారం ఎమ్మెల్యే వై.అంజయ్యయాదవ్ సమక్షంలో ఫరూఖ్‌నగర్ మండలం కందివనం గ్రామానికి చెందిన కావలి శివశంకర్ ముదిరాజ్‌తో పాటు గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరిన సందర్భంగా తమ అభిప్రాయాలను వెల్లడించారు. పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు స్వాగతం తెలుపుతున్నామని, పార్టీ బలోపేతం, కారు గుర్తు గెలుపు కోసం తీవ్రంగా శ్రమించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో మండల, గ్రామాల బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరిక**

కేశంపేట : షాద్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి అంజయ్యయాదవ్ సమక్షంలో బీజేపీ నాయకులు బైకని శేఖర్, ఉడుత హరికృష్ణతో పాటు 50 మంది కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వారికి బీఆర్‌ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీపీ విశ్వనాథం, పార్టీ మండల అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, చంద్రశేఖర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేసీఆర్ హయాంలోనే సబ్బండ వర్ణాలకు ప్రయోజనం



పార్టీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

పరిగి, నవంబర్ 1 : సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూరిందని, ప్రజలంతా ఆయన నాయకత్వాన్ని బలపరుస్తున్నారని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి తెలిపారు. బుధవారం పరిగిలో మండలంలోని రుక్కుంపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఆర్.రమేశ్, నర్సింహులు, రఘుపతి, మల్లేశ్, అశోక్, శివకుమార్ తోపాటు 50 మంది కార్యకర్తలు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఆర్.ఆంజనేయులు, సర్పంచ్ ఆర్.శ్రీనివాస్, కృష్ణయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిగిలోని ప్రతిపక్షాల నుంచి పెద్ద ఎత్తున బీఆర్‌ఎస్‌లోకి చేరుతున్నారని ఆయన పేర్కొన్నారు.

**బీఆర్‌ఎస్‌లోకి ధర్మాపూర్ యువకులు**

మహ్మదాబాద్ : మండల పరిధిలోని ధర్మాపూర్‌కు చెందిన పలువురు యువకులు సర్పంచ్ వెంకటయ్య ఆధ్వర్యంలో పరిగి ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో పని చేసిన వారికి గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీలో చేరిన వారిలో రాము లు, కుర్మయ్య, మైబు, గోవర్ధన్, చెన్నయ్య, హరి, శ్రీశైలం, శివ, హన్మంతు శ్రీకాంత్ ఉన్నారు.

# బీఆర్‌ఎస్‌లో.. మేము సైతం

**బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను వీడి గులాబీ గూటికి చేరుతున్న నాయకులు**

- ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో బీఆర్‌ఎస్‌లోకి కొనసాగుతున్న వలసల పర్వం
- ఇతర పార్టీల విధానాలు నచ్చక.. సీఎం కేసీఆర్ నేతృత్వంలో చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై గులాబీ తీర్థం పుచ్చుకుంటున్న నాయకులు, కార్యకర్తలు
- చేవెళ్లలో ఎంపీ రంజిత్‌రెడ్డి సమక్షంలో భారీగా చేరికలు
- ప్రగతి పథంలో నియోజకవర్గాలు
- మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తాం
- ఎమ్మెల్యేలు మహేశ్‌రెడ్డి, అంజయ్యయాదవ్, రోహిత్‌రెడ్డి, కాలె యాదయ్య

## బీఆర్‌ఎస్‌కు తిరుగు లేదు.. ప్రతి పక్షాలకు చోటు లేదు

**చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు గడ్డం రంజిత్ రెడ్డి**

చేవెళ్లటౌన్, నవంబర్ 1: చేవెళ్ల నియోజవర్గంలో బీఆర్‌ఎస్‌కు తిరుగు లేదు.. ప్రతి పక్షాలకు చోటు లేదని, సీఎం కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై గులాబీ గూటికి చేరడం మంచి నిర్ణయమని చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు గడ్డం రంజిత్‌రెడ్డి తెలిపారు. బుధవారం చేవెళ్ల మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ అంబేద్కర్‌నగర్ కాలనీలోని పోచమ్మ ఆలయ సమీపంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య సమక్షంలో, చేవెళ్ల కొజ్జెంకి దర్శన్ ఆధ్వర్యంలో వంద మంది నాయకులు ఇతర పార్టీలను వీడి బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎంపీ వారికి కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ.. కాంగ్రెస్. బీజేపీలు తెలంగాణకు చేసిందేమీ లేదన్నారు. రాష్ట్రంలో మరింత అభివృద్ధి జరగాలంటే కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చాలన్నారు. కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీపీ విజయలక్ష్మీరమణారెడ్డి, జడ్పీటీసీ మాలతీకృష్ణారెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్, మాజీ ఎంపీపీ బాల్‌రాజ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటరంగారెడ్డి, వైస్ చైర్మన్ నర్సింహులు, మాజీ వైస్ చైర్మన్లు మాణిక్యారెడ్డి, నర్సింహులు, ముడిమ్యాల పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఎర్రమల్లేశ్, యూత్ మండల అధ్యక్షుడు శేఖర్, మండల ఉపాధ్యక్షుడు నరేందర్ గౌడ్, సర్పంచ్‌లు మాణిక్యారెడ్డి, శంకర్, చేవెళ్ల నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు రవికాంత్ రెడ్డి, డైరెక్టర్లు వెంకటేశ్, కృష్ణ, ఫయాజ్, సాయినాథ్, నాయకులు కృష్ణారెడ్డి, తిరుపతిరెడ్డి, సత్తి, సాయి కుమార్ రెడ్డి, రామాగౌడ్, ఘని, శేఖర్ రెడ్డి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్‌తో చేరిన యువకులతో చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి

## అభివృద్ధిని చూసి ఆదరించండి



రోహిత్‌రెడ్డి రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరిన అంతారం గ్రామస్తులు

తాండూరు, నవంబర్ 1 : సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు నియోజకవర్గంలో చేసిన ప్రగతి పనులను చూసి ఆదరించాలని ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి కోరారు. బుధవారం నియోజకవర్గంలోని తాండూరు పట్టణం, తాండూరు, యాలాల, బషీరాబాద్, పెద్దేముల్ మండలాల పరిధిలోని పలు గ్రామాల ప్రజలు స్వచ్ఛందంగా ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. విశ్వకర్మలు, బీసీ సంఘం ప్రతినిధులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంచి మనసుతో 'కారు' గుర్తుకు ఓటు వేసి మళ్లీ తనను గెలిపిస్తే తాండూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంతో పాటు ప్రజలకు మరింత సేవ చేస్తానని తెలిపారు.

## ఉత్సాహంగా బీఆర్‌ఎస్‌లోకి..

మొయినాబాద్, నవంబర్ 1 : అధికార బీఆర్‌ఎస్ పార్టీలోకి ఇతర పార్టీల నుంచి వలసల జోరు కొనసాగుతున్నది. ప్రతిపక్షాల నాయకులు, కార్యకర్తలు గులాబీ గూటికి చేరుకోవడానికి ఎంతో ఉత్సాహం చూయిస్తున్నారు. బుధవారం చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో బీఆర్‌ఎస్‌లో చేరారు. మొయినాబాద్‌కు చెందిన వ్యాపారులు, కాంగ్రెస్ పార్టీ నాయ కులతో పాటు 150 మంది ఎమ్మెల్యే సమక్షంలో గులాబీ కండువాలు కప్పుకున్నారు. తోలుకట్ట గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు కేసారం శ్రీకాంత్ 40 మంది కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. హిమాయత్‌నగర్‌లో వివిధ పార్టీల నుంచి 200 మంది ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. చిన్నమంగళారంలో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో గులాబీ పార్టీలో చేరారు. చిలుకూరు, మేడిపల్లి, నక్కలపల్లి తదితర గ్రా మాల నుంచి వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు అధిక సం ఖ్యలో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు.



మొయినాబాద్‌లో ఎమ్మెల్యే కాలె యాదయ్య సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన వివిధ పార్టీల నాయకులు

**గులాబీ తీర్థం పుచ్చుకున్న ప్రతిపక్షాలు**

చేవెళ్ల రూరల్ : మండల పరిధిలోని గుండాల, లక్ష్మీగూడ, సాయిరెడ్డి గూడ గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీలకు చెందిన 70 మంది నాయకులు బుధవారం ఎమ్మెల్యే కాలె యాదయ్య సమక్షంలో బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం

కడ్తాల్, నవంబర్ 1 : ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని బీఆర్‌ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, కడ్తాల్ గ్రామ పంచాయతీకి చెందిన సందీప్‌రెడ్డి, నార్లకంటి శేఖర్, మూడ వినయ్, శ్రీహరి, సందీప్, భరత్, గణేశ్, శివప్రసాద్, శివలింగం, రాఘవేందర్, అరుణ్‌కుమార్, సంజయ్, శివ, నరేశ్, శ్రీకాంత్, మహేశ్‌తోపాటు మరో 50 మంది కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సబ్బండ వర్ణాల అభివృద్ధే ధ్యేయంగా పథకాలను అమలు చేస్తున్నారన్నారు.



ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు, యువకులు